# 29

# ఆశ్చర్యజనకమైన అంశము కొరకు అడుగుట

## (12:38-50)

యేసు ఒక సూచక క్రియను కనుపరచవలెనని యూదుల నాయకులు ఆయనను అడుగుటతో ఆయన అధికారము గూర్చిన వాదోపవాదము దాని పరాకాష్టకు చేరుకొన్నది. యేసు చేసిన అద్భుతకార్యములు గాని, తర్జన గాని వారికి సంతృప్తినీయలేదు. ఆయన దేవుని నుండి వచ్చినవాడనియు, దైవికమైన అధికారముతోనే ఆయన పనులు చేయుచుండెననియు రుజువు చేసికొనుటకు వారికి అంత కంటె గొప్ప నిదర్శనము అవసరమయ్యింది.

### యూదా నాయకుల మనవి (12:38-42)

**38అప్పుడు శాస్త్రులలోను పరిసయ్యులలోను కొందరు బోధకుడా, నీవలన ఒక సూచకక్రియ చూడగోరు చున్నామని ఆయనతో చెప్పగా ఆయన ఇట్లనెను. 39వ్యభిచారులైన చెడ్డ తరమువారు సూచక క్రియను అడుగుచున్నారు. ప్రవక్తయైన యోనానుగూర్చిన సూచక క్రియయే గాని మరి ఏ సూచకక్రియయైనను వారికి అనుగ్రహింపబడదు. 40యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగిలము కడుపులో ఏలాగుండెనో అలాగు మనుష్యకుమారుడు మూడు రాత్రింబగళ్లు భూగర్భములో ఉండును. 41నీనెవెవారు యోనా ప్రకటన విని మారు మనస్సు పొందిరి గనుక విమర్శ సమయమున నీనెవెవారు ఈ తరమువారితో నిలువబడి వారిమీద నేరస్థాపన చేతురు. ఇదిగో యోనాకంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు. 42విమర్శ సమయమున దక్షిణదేశపురాణి యీ తరము వారితో నిలువబడి వారిమీద నేరస్థాపన చేయును; ఆమె సొలొమోను జ్ఞానము వినుటకు భూమ్యంతములనుండివచ్చెను; ఇదిగో సొలొమోనుకంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.**

**వచనము 38**. యేసు ఊచచెయ్యిగలవానిని స్వస్థపరచుట మరియు దయ్యములను వెళ్లగొట్టుట మొదలగు అద్భుతకార్యముల చేత యూదా నాయకులు ఆశింపబడినంతగా ప్రభావితులు కాలేదు. బహుశా, ఆ రోజుల్లో వారు కూడ ఇటువంటి ఆశ్చర్యజనకమైన కార్యములు చేయగలరని ప్రజలను వంచించుచుండిన బూటకపు బోధకులు ఉండినందు వలన వారు ఆయన చేసిన విషయముల గూర్చి అంతగా పట్టించుకొనక పోయియుండవచ్చును (అపొస్తలుల కార్యములు 8:9-13; 13:6-11; 19:13-20 చూడు). యేసు వారికి ఒక **సూచక క్రియను** (*sēmeion*) కనుపరచవలెనని ఆయనను అడిగారు. "సూచక క్రియ" ఒకడు దేవుని నుండి పంపబడినాడని వానికి గుర్తింపు తెచ్చు ఒక అద్భుతకార్యమై యుండినది (మార్కు 16:14-18; యోహాను 1:29-34; 3:2; 20:30, 31). సూచక క్రియలు హెచ్చరికలుగా లేక సత్యమును రూఢిపర్చుచుండినవిగా కూడ ఉపయోగింపబడినవి (న్యాయాధిపతులు 6:17, 18, 36-40; యెషయా 7:10-17; హెబ్రీయులకు 2:1-4). యేసు చేసిన పరిచర్యయందంతటను, ప్రేక్షకుల కోరిక

మేరకు అద్భుతములను ఆయన ఒక వినోదముగా ఉపయోగించుకొనుటకు యేసు బోత్తిగా నిరాకరించాడు. ఆయన దృష్టికోణంలో, ప్రజలకు ఇటువంటి ప్రదర్శనలను నిదర్శనములుగా చూపించుట దేవుని “శోధించుట” యౌతోంది (చూడు 4:5-7; KJV).

కఠిన హృదయుడైన ఫరో రాజు మోషేతో వ్యవహరించిన తీరులోనే (నిర్గమకాండము 4-14), కఠిన హృదయులైన **పరిసయ్యులు** యేసుతో వ్యవహరించుచు, యేసు అదివరకే వారి మధ్య చేసిన అద్భుతకరమైన సూచక క్రియలను తృణీకరించారు. ఈ సమయంలో, దేవుని అధికారము, శక్తి మరియు ఆయన ఆమోదముతోనే యేసు తన కార్యములను చేయుచుండెనని తిరస్కరించుటకు అవకాశమేలేని ఒక సూచకక్రియను పరిసయ్యులు కోరియుందురు. ఇతర గ్రంథ పాఠములలో, “ఆకాశము/పరలోకము నుండి ఒక సూచక క్రియను” అని ప్రస్తావింపబడి యున్నది (మార్కు 8:11; లూకా 11:16). బహుశా, ఆకాశము నుండి మన్నా కురిపింపబడుట (నిర్గమకాండము 16:1-36), సూర్యుడు కదలకుండా నిలచిపోవుట (యెహోషువ 10:12-14), లేదా దేవుడు ఆకాశము నుండి అగ్నిని పంపించుట (1 రాజులు 18:30-40) వంటి సూచకక్రియలను చూడగోరి యుండవచ్చును. ఆయన వారి మనవి ప్రకారము చేసియుండినట్లయితే, పరిసయ్యులు యేసు నందు విశ్వాసముంచి యుందురనునది సందేహమే. యూదులు ఇటువంటి సూచక క్రియల కొరకు అడుగుటకుగల ఉన్ముఖత గూర్చి పౌలు అటుతరువాత వ్యాఖ్యానించాడు (1 కొరింథీయులకు 1:22).

**వచనములు 39, 40.** యేసు తన కాల మందుండిన ప్రజలను **వ్యభిచారులైన చెడ్డ తరమువారు** అని సంబోధించాడు. వారు “నైతికముగా దుర్నీతిపరులై” యుండిరి గనుకనే వారు చెడ్డవారై యుండిరి. ఆధ్యాత్మికంగా చెప్పుకొంటే, వారు “వ్యభిచారులై” యుండిరి, ఏలయనగా వారు దేవుని యెడల విశ్వాసఘాతుకమైనవారై యుండిరి. ఇశ్రాయేలీయులు దేవుడైన యెహోవాతో (యాహ్వే) చేసిన నిబంధనను అతిక్రమించుటను వర్ణించుటకు పాత నిబంధనలో ఈ భాష అతి తరుచుగా ప్రయోగింపబడినది (యెషయా 50:1; యిర్మీయా 3:8; 13:27; 31:32; యెహెజ్కేలు 16:32-43; హోషేయ 2:1-20). ఇదే పరిభాష విశ్వాసఘాతుకమైన క్రైస్తవులకు అన్వయింపబడవచ్చును (యాకోబు 4:4), ఏలయనగా సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెయై యున్నది (ఎఫెసీయులకు 5:22-33).

పరిసయ్యుల కోరిక మేరకు యేసు వారికొక ప్రత్యేకమైన **సూచక క్రియను** చేసి చూపించుటకు నిరాకరించినప్పటికిని, వారికి ప్రవక్తయైన **యోనాను గూర్చిన సూచక క్రియ** అనుగ్రహింపబడునని ఆయన వారికి మాట ఇచ్చాడు. పాత నిబంధన ప్రవక్త అనుభవము క్రీస్తు మరణించుట, పాతిపెట్టబడుట, మరియు పునరుత్థానుడగుట గూర్చిన సాదృశ్యమునకు పనికివచ్చినది. **యోనా** మూడు రాత్రింబగళ్లు తిమింగిలము కడుపులో ఉండినట్లు (యోనా 1:17), యేసు **మూడు రాత్రింబగళ్లు భూగర్భములో** ఉండును. తిమింగిలము కడుపులో ఉండిన యోనా ప్రార్థించినప్పుడు, ఆయన “పాతాళగర్భములో” ఉండినట్లు వర్ణించుచున్నాడు (యోనా 2:2). అదే విధముగా, యేసు అక్షరాలా భూమిలో పాతిపెట్టబడును (ఎఫెసీయులకు 4:9 చూడు).

ఈ గ్రంథ పాఠములో నుండి అనేక జటిలమైన పరిస్థితులు తలెత్తుచున్నవి. మొదటిది, యోనా “తిమింగిలము కడుపులో” ఉండెనని సత్యవేదము (KJV) చెప్పుచున్నది. లోకములో

పిల్లలకు పాలిచ్చి పెంచు జంతువులలో తిమింగిలములు అత్యంత పెద్దవైనప్పటికిని, ఒక మనిషిని సజీవంగా మూడు రోజుల వరకు ఉంచుకొనగలుగుటకు వాటి కడుపులు మాత్రం చాలా చిన్నవని తర్కింపబడుచున్నవి. బృహత్కాయము గల **సముద్ర జలచరము** అని NASB చేత అనువదింపబడిన పదము (*kētos*) "అనిర్ధారిత జాతికి" చెందిన సముద్ర జలచరమును సూచించుచున్నది.[1] ఈ పదము, KJVలో అనువదింపబడినట్లుగా తిమింగిలమునే సూచింపనవసరము లేదు. అంతమాత్రమేగాక, సముద్రములోని కొన్ని భారీ జలచరములు ఒక మనిషిని ఉన్నది ఉన్నట్టుగా మ్రింగివేయగలవనునది ఇప్పుడు రుజువుచేయబడిన ఒక వాస్తవమై యున్నది. వీటిలో తిమింగిలములలో ఒక నిర్దిష్టజాతికి చెందినవి (స్పర్మ్ వ్హేల్), వ్హేల్ షార్క్, మరియు వైట్ షార్క్ మొదలగు కలవు. "గొప్ప మత్స్యము ఒకటి యోనాను మ్రింగవలెనని యెహోవా నియమించిన దానినే" (యోనా 1:17) గుర్తించుట ఇప్పుడు సాధ్యం కాదు సరికదా, అది అవసరం కూడ లేదు.

కష్టము కలిగించు రెండవ విషయమేమనగా, ఆయన **మూడు రాత్రింబగళ్ళు** భూగర్భములో ఉండుట గూర్చి యేసు చేసిన ఘోషణ. ఆయన చేసిన మాటలకు వెవ్వేరు అనువాదములు అనేకము ఇవ్వబడినవి. పస్కా పండుగకు ముందటి ఆ నిర్దిష్ట శుక్రవారము ఒక "ప్రత్యేక సబ్బాతు"గా నియమింపబడినదని నొక్కివక్కాణించుచు, యేసు శుక్రవారమునకు బదులుగా బేస్తవారము నాడు సిలువవేయబడినాడను వివరము ఒకటై యున్నది. ఏదిఏమైనా, ఈ దృక్పథము మూడు నిండు రాత్రింబగళ్లు అను దానికి కొరతగా నుండును. ఈ సమస్యను పరిష్కరించుటకు, వాస్తవమునకు యేసు బుధవారము నాడు సిలువవేయబడినాడని తర్కింపబడుచున్నది. ఈ దృష్టికోణము ప్రభువును సరిగ్గా మూడు దివారాత్రులు భూగర్భములో నుంచును. అట్లయినప్పటికిని, ఈ సలహా గంభీరముగా విచారించుటకు అత్యధిక సమస్యలతో నిహితమై యున్నది. అంతమాత్రమేగాక, యూదులు "సిద్ధపాటు దినము"ను సూచించు పదము (*paraskeuē*) యేసు క్రీస్తు మరణించిన దినము (మార్కు 15:42, 43; లూకా 23:46, 54; యోహాను 19:14, 30, 33) ఆధునిక గ్రీకులో "శుక్రవారము" అని అర్థమిచ్చుటకే వాడబడినది. వాస్తమునకు, యేసు చేసిన ప్రకటన ఖచ్చితంగా మూడు రాత్రింబగళ్లుగా లెక్కింపబడునట్లు చేయబడు ఎటువంటి ప్రయత్నమైనను ఫలించదు. కాబట్టి ఈ సూచక క్రియను అక్షరార్థముగా వివరింపబడవలెనను ప్రయత్నము సహజంగానే యిక ప్రస్తావనకు రాదు.

"మూడు రాత్రింబగళ్లు" అను వ్యక్తీకరణము, పగలు లేదా రాత్రి లోని ఏ భాగమైనను కావచ్చునని అర్థమీయవచ్చుననునది దీనికి ఉత్తమమైన పరిష్కారమై యున్నది. ఈ విషయమును యూదుల సారస్వతము సహితము ఈ విధముగానే దృష్టించుచు, దినములోని ఏ భాగమునైనను ఒక నిండు దినముగా పరిగణించినది (ఆదికాండము 42:17, 18; 1 సమూయేలు 30:12, 13; 1 రాజులు 20:29; 2 దినవృత్తాంతములు 10:5, 12; ఎస్తేరు 4:16; 5:1).[2]

ఒక పగలు లేక రాత్రి లోని ఏదైన భాగమును మనము ఒక పూర్తి దినముగా లేక రాత్రిగా పరిగణించినప్పటికిని, యింకను రెండు రాత్రులుండును. కాబట్టి, ఈ రుజువు దృష్ట్యా, మనము భాషకు అంత ప్రాముఖ్యత నియ్యనవసరము లేదు. సువార్తల రచయితలు "మూడవ దినమున" (16:21; 17:23; 20:19) మరియు "మూడు దినములైన తరువాత"

(27:63, 64; మార్కు 8:31; 9:31; 10:34) అను పదజాలములను ఆదాన ప్రదానాలుగా ప్రయోగించారు.

యోనా తిమింగలము కడుపులో నున్నప్పుడు శారీరకముగా చావలేదని లేఖనములు స్పష్టముగా బోధించుచున్నవి, ఏలయనగా ఆ తిమింగలము కడుపులో నుండి ఆయన దేవునికి ప్రార్థించాడని లిఖింపబడి యున్నది (యోనా 2:1). యోనా చావ వలసిన అవసరం లేకుండినది ఏలయనగా యేసు ఈ ప్రవక్త అనుభవమును తన సొంత పునరుత్థానమును సూచించుచుండిన చిహ్నాత్మక శాస్త్రియముగా ఉపయోగించుచుండెను. ఏలాగున యోనా "మూడు రాత్రిబంగళ్లు" తిమింగిలము కడుపులో ఉండి ఆ మీదట సజీవుడుగా బయటికి వచ్చెనో, అలాగుననే ఆయన కూడ మూడు రాత్రింబగళ్లు భూగర్భములో ఉండిన పిదప సజీవుడుగా లేచునని యేసు సామాన్యముగా చెప్పుచుండెను.

**వచనము 41.** తిమింగలము కడుపులోని అతని అనుభవము తరువాత, **యోనా నీనెవె పట్టణములో**, అత్యంత దుర్మార్గులైయుండిరని ప్రసిద్ధికెక్కిన ప్రజలకు (యోనా 1:2), ప్రబోధించాడు. అష్షూరు దేశమునకు ముఖ్యపట్టణమై యుండిన **నీనెవె**, ఒక అన్యజనుల పట్టణమై యుండెను. యేసు కాలములో దుర్మార్గులై యుండిన యూదుల **తరముపై** నీనెవె పట్టణ ప్రజలు ఎలా **నేరస్థాపన** చేయగలరు? ఈ సందర్భములో, "నేర స్థాపన చేయుట" అనగా, "తీర్పు తీర్చబడుటకు తగిన ఆధారమును సమకూర్చుట" అని అర్థము.[3] ఎట్టకేలకు యోనా నీనెవె పట్టణమునకు వెళ్లి దేవుడు అతనికి ఆజ్ఞాపించిన ప్రకారము, "ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని" ప్రకటన చేసినప్పుడు (యోనా 3:4), రాజు మొదలుకొని సామాన్య ప్రజానీకము వరకు నీనెవె పట్టణస్థులందరును మారుమనస్సునొంది గోనెపట్ట కట్టుకొని బూడిదెలో కూర్చుండిరి (యోనా 3:5–10). యేసు, **యోనా కంటె గొప్పవాడు,** వచ్చియున్నాడు; కాని ఆయన బోధలు వినుచుండిన ఆయన తరమువారు మారుమనస్సునొందరైరి. "... కంటె గొప్పవాడు" అని అర్థమిచ్చు గ్రీకు పదము (*pleion*) అకర్మకమైన లింగములో ఉన్నప్పటికిని అది క్రీస్తునే సూచించుచున్నది (12:6పై గల వ్యాఖ్యానమును చూడు). యోనా చేసిన **బోధ** అద్భుతములతో కూడినది కాకపోయినప్పటికిని ప్రజలు ఆయన పలికిన మాటల యందు నమ్మకముంచుట వ్యంగ్యముగా నున్నది, అయితే క్రీస్తు ఉపదేశము లెక్కలేనన్ని అద్భుతములతో కూడినదై యుండనప్పటికిని ప్రజలు ఆయన బోధలు తిరస్కరించారు, సరికదా అయన యందు విశ్వసించలేదు.

**వచనము 42.** మరొక పర్యాయము, ఆయన శ్రోతలను ఒప్పింపజేయుటకు యేసు ఒక అన్యురాలిని గూర్చిన సోదాహరణ చిత్రీకరణమును ఉపయోగించాడు. "దక్షిణ దేశపురాణి"[1] 1 రాజులు 10 వచనము అధ్యాయములో పేర్కొనబడిన **షెబదేశపు రాణిని** సూచించుచున్నది. ప్రాచీన దేశమైన షెబ బహుశా దక్షిణ అరేబియాలో యెరూషలేమునకు ఆగ్నేయ దిశగా 1,200 మైళ్ల దూరములో నున్నదని స్పష్టమగుచున్నది. ఆ **తరమువారిపై** ఆమె ఎందుకు **నేరస్థాపన** చేస్తుంది? **సొలొమోను జ్ఞానము గూర్చి వినుటకును** ఆయన రాజ్య కీర్తిని గూర్చి తెలిసికొనుటకును ఆమె ఎంతో దూరము పయనించి వచ్చినది (1 రాజులు 10:1–10; 4:34 చూడు), కాని యేసు ఎవరై యుండెనో గుర్తించుటకు లేదా ఆయన జ్ఞానమును ప్రశంసించుటకు ఆయన కాలపు తరమువారు విఫలులయ్యారు. ఆయన చేసిన బోధలు

వినుటకుగాని లేదా వాటి ప్రకారము చేయుటకుగాని వారు ఎక్కువగా ప్రయాసపడలేదు. మరొక పర్యాయము, *pleion* యొక్క అకర్మక విశేషణమును ఉపయోగించుచు, ఆయన **సొలొమోను కంటె గొప్పవాడని** యేసు ఉద్ఘాటించి పలికాడు (12:6, 41పై గల వ్యాఖ్యానమును చూడు). యేసు, శరీరధారియైన దేవుని జ్ఞానము, ఇశ్రాయేలీయుల రాజులలో అధిక జ్ఞానముగలవాని జ్ఞానము కంటె అత్యధికంగా అధిగమించినదై యుండినది.

## ఆ దుష్టతరము గూర్చిన ఒక ఉపమానము (12:43–45)

**[43]అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయిన తరువాత అది విశ్రాంతి వెదకుచు నీరులేని చోట్ల తిరుగుచుండును. [44]విశ్రాంతి దొరకనందున నేను వదలివచ్చిన నా యింటికి తిరిగి వెళ్లుదుననుకొని వచ్చి, ఆ యింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుటచూచి, వెళ్లి తనకంటె చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చును; అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపురముండును. [45]అందుచేత ఆ మనుష్యుని కడపటిస్థితి మొదటిస్థితికంటె చెడ్డదగును. ఆలాగే యీ దుష్టతరమువారికిని సంభవించుననెను.**

**వచనములు 43–45.** దురాత్మల గూర్చి యేసు చెప్పుచుండిన ఉపమానము శాస్త్రులు మరియు పరిసయ్యుల నుద్దేశించినదై యుండెను (12:38). వారు వెలుపటి శుద్ధి గూర్చి ఎరిగియుండిరి, కాని అంతరంగమందలి శుద్ధి గూర్చి వారికి ఎరుక లేదు (23:25–28). ఆధ్యాత్మికముగా నున్నట్లు అగుపించవలెనని వారు ఎంతో ప్రయాసపడుచుండిరి, కాని జీవితమునే మార్చివేయు దేవుని ధర్మశాస్త్రము కోరుచుండిన విషయములను అలక్ష్యము చేసారు. వారు "అల్పములై యుండిన విషయాలకు అధిక ప్రాధాన్యత నిచ్చుచుండినవారై," పుదీనాలోను సోపులోను జీలకఱ్ఱలోను పదియవ వంతు చెల్లించి, ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును కనికరమును విశ్వాసమును విడిచిపెట్టిరి (23:23).

శాస్త్రులు మరియు పరిసయ్యులు వారి ఇళ్లను శుభ్రము చేసికొని వాటిని ఖాళీగా విడచిపెట్టినప్పటికిని, వారు తొలగించిన అధమమైన అంశములు తిరిగి వాటిలో ప్రవేశించి, వాటి పరిస్థితిని అదివరకటి కంటె ఘోరమైనదానిగా చేయునని యేసు హెచ్చరించుచుండెను. ఆయన చెప్పదలచిన విషయమును సూటిగా వివరించుటకు యేసు ఒక మనుష్యునిలో నుండి వెళ్లిపోయిన **అపవిత్రాత్మ** గూర్చిన సోదాహరణ చిత్రీకరణమును ఉపయోగించాడు. **వదలిపోయిన** (*exerchomai*) అను క్రియ తరుచుగా ఒకనిలో నుండి వెళ్లగొట్టబడిన దయ్యము సందర్భములో వాడబడినది (17:18; మార్కు 1:25, 26; 5:8; 7:29; 9:25). ఈ అపవిత్రాత్మ ఒకనిని వదిలిపోయిన తరువాత, అది మరొక నూతన గృహమును వెదకుచు వెళ్లినది. **నీరు లేని చోటు** (ఎడారులు) అపవిత్రాత్మల అడ్డాలై యుండినవని క్రొత్త నిబంధన కాలము నాటి యూదులు, అరబ్బులు, మరియు ఐగుప్తీయులు విశ్వసించిరి (ప్రకటన 18:2 చూడు).[4]

యేసు చెప్పుచుండిన ఉపమానములో పేర్కొనబడిన అపవిత్రాత్మ విశ్రాంతి తీసికొనుటకు దానికి అనువైన చోటు దొరకలేదు, గనుక అది పూర్వపు ఇంటికే తిరిగి వచ్చి, **ఆ యింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుట** చూచినది. గనుక ఇప్పుడు పూర్వపు ఇంటి

లోనికి ఆ అపవిత్రాత్మ ప్రవేశించుట మాత్రమే కాదు, కాని **దాని కంటె ఎక్కువ** చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చి, ఆ ఇంటి లోనికి ప్రవేశించి అన్ని కలిసి వానిలోనే తిష్టవేసినవి. అందుచేత ఆ మనుష్యుని **కడపటి స్థితి మొదటి స్థితి కంటె చెడ్డదైనదని** యేసు సెలవిచ్చాడు. ఈ విధముగా వర్ణించుట ఆ రోజుల్లో ఒక సామాన్యమైన సంగతై యుండును (27:64; 2 పేతురు 2:20). వారి తిరుగుబాటుతనమునుబట్టి ఇశ్రాయేలీయులలో యేసు క్రీస్తును తృణీకరించినవారు ఘోరమైన పరిస్థితిలో ఉండిరని చరిత్ర తెలియజెప్పుచున్నది. ఎట్టకేలకు, వారి తృణీకారము క్రీ.శ. 70లో యెరూషలేము పట్టణము మరియు దేవాలయము యొక్క నాశనమునకు దారితీసినది (24:1-28 చూడు).

### తుది పలుకులు: యేసుతో గల యథార్థమైన సంబంధము (12:46-50)

**46ఆయన జనసమూహములతో ఇంక మాటలాడుచుండగా ఇదిగో ఆయన తల్లియు సహోదరులును ఆయనతో మాటలాడ గోరుచు వెలుపల నిలచియుండిరి. 47అప్పుడొకడు ఇదిగో నీ తల్లియు నీ సహోదరులును నీతో మాటలాడవలెనని వెలుపల నిలచియున్నారని ఆయనతో చెప్పెను. 48అందుకాయన తనతో ఈ సంగతి చెప్పినవానిచూచి నా తల్లి యెవరు? నా సహోదరు లెవరు? అని చెప్పి. 49తన శిష్యులవైపు చెయ్యి చాపి-ఇదిగో నా తల్లియు నా సహోదరులును; 59పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు ననెను.**

ఈ సంఘటనకు సంబంధించిన సమానాంతరమైన సంగతులు మార్కు 3:31-35లోను, లూకా 8:19-21లోను కలవు. ఈ కథ సువార్తలలోని ఆ యా స్థలములలో గ్రంథస్థం గావింపబడి యున్నందు వలన, యేసు పరిచర్యకు సంబంధించిన దినవృత్తాంతములో దాని సరైన స్థలము నిశ్చయముగా తెలియదు. ఈ ఉదంతము తృణీకార ఇత్తివృత్తమును కొనసాగించుచు యేసును చుట్టుముట్టియుండిన వైరము ప్రముఖంగా ప్రకటింపబడిన అధ్యాయమునకు ఒక ముగింపును సమకూర్చుచున్నది.

**వచనము 46.** ఆయన జనసమూహములతో **ఇంక మాటలాడుచుండగా**, ఇదిగో **ఆయన తల్లియు సహోదరులును** ఆయనతో మాటలాడ గోరుచుండిరి, కాని జనులు గుంపుగా ఉండుట చేత ఆయన దగ్గరకు రాలేక (లూకా 8:19) వెలుపల నిలచి యుండిరి. యేసు యొక్క ఇహలోక తండ్రి యోసేపు పేర్కొనబడలేదు గనుక, అప్పటికి ఆయన మరణించియుండునని అధిక సంఖ్యాకులు భావించుచుందురు (యోహాను 19:25-27 చూడు).

తన తొలి సంతానము, యేసునకు జన్మనిచ్చిన తరువాత, మరియ ఇంకా అనేక మంది పిల్లలకు కూడ జన్మనిచ్చినది: నలుగురు కుమారులు యాకోబు, యోసేపు, సీమోను, మరియు యూదా-మరియు కనీసము ఇద్దరు కుమార్తెలు (13:55, 56). మరియ కనిన పిల్లలు యోసేపు వివాహమాడిన మరొక భార్య ద్వారా కలిగిన సంతానమై యుందురు లేదా క్రీస్తుకు దాయాదులై యుందురని కొందరు చెప్పుదురు, కాని ఈ విషయాలు ఈ వాక్యభాగములో తెలియజెప్పబడిన స్పష్టమైన సత్యమునకు దూరమైనవై యున్నవి. "సహోదరులు" అను పదము సమీపజ్ఞాతులై యుండినవారిని సూచించుచున్నదను సలహా తప్పని "సహోదరులు" అని అర్థమిచ్చునట్లు వాడబడిన గ్రీకు పదము చేత స్పష్టముగా

నిరూపింపబడుచున్నది. ఈ పదము క్రొత్తనిబంధనలో "సమీప జ్ఞాతులైనవారి" విషయంలో ఎన్నడును ఉపయోగింపబడలేదు. "సమీప జ్ఞాతులు" అని అర్థమిచ్చునది అను భిన్నమైన మరొక గ్రీకు పదమై యున్నది. జాన్ మార్కు మరియు బర్నబాలకు మధ్య గల సంబంధమును వర్ణించుటకు ఈ పదము ప్రయోగింపబడినది (కొలొస్సయులకు 4:10).

యేసు కుటుంబికులు **ఆయనతో మాటలాడుటకు** ఎందుకు వచ్చారో ఖచ్చితంగా తెలియజెప్పబడలేదు. ఏదిఏమైనా, "ఆయన ఇంటివారు ... 'ఆయన మతి చలించియున్నదని' చెప్పి" "ఆయనను పట్టుకొనబోయిరి" అని ఈ సంఘటనకు ముందు మార్కు పేర్కొన్నాడు (మార్కు 3:21). కాబట్టి, భావించుకొనబడుచున్నట్లుగా, ఆయన తన ప్రబోధములను ఆపివేసి ఇంటికి వచ్చునట్లు ఆయనను ఒప్పించవలెనని ప్రయత్నించుటకు వారు వచ్చియుందురు. "ఆయన సహోదరులైనను ఆయన యందు విశ్వాసముంచలేదని" యోహాను గమనించుచున్నాడు (యోహాను 7:5). ఏదిఏమైనా, ఆయన పునరుత్థానము తరువాత అయియుండును, చివరకు వారు యేసునందు విశ్వాసముంచారు 1 కొరింథీయులకు 9:5; 15:7). వారిలో ఇద్దరు, యాకోబు మరియు యూదా, క్రొత్త నిబంధనలో కనబడుచున్నట్లు, వారి పేర్లు గల రెండు పుస్తకములు రచించారు.

**వచనము 47.** వారు యేసు యొద్దకు చేరుకొనలేకపోయారు గనుక, వారు **వెలుపల నిలచియున్నారనియు**, ఆయనతో మాటలాడ గోరుచున్నారనియు తెలియజెప్పు వర్తమానముతో వారు ఆయన యొద్దకు ఒక వార్తాహరుని పంపినట్లు స్పష్టమగుచున్నది. వార్త తెలిసికొనిన వెంటనే ఆయన తన బోధలను ఆపివేసి వెలుపలికి వచ్చునని బహుశా వారనుకొని యుందురు, కాని ఆయన అలా చేయలేదు. కొన్ని గ్రీకు చేతి రాత ప్రతులలో ఈ వచనము చేర్చబడలేదు (RSV చూడు). 47వ వచనములో వలెనే, 46వ వచనము ముగింపులోని "మాటలాడ గోరుచు" అని అనువదింపబడిన పదము శాస్త్రులు గమనికగా చూడకపోవుట చేత జరిగిన పొరపాటు వలన ఆ చేతి రాత ప్రతులలో ఇలా విడచిపెట్టబడుట జరిగియుండవచ్చును.[5]

**వచనములు 48-50. నా తల్లి యెవరు? నా సహోదరు లెవరు?** అని ప్రశ్నిస్తూ యేసు ప్రతిస్పందించాడు. వారు చేసిన మనవికి యేసు ఇచ్చిన సమాధానము ఆయన తన తల్లిని గాని తన సహోదరులను గాని అగౌరవపర్చాడని చూపించుట లేదు. యేసు తన తల్లిని గూర్చి ఎంతో చింతించుచుండెను గనుక ఆయన ఆమె సంక్షేమమునే కోరుచుండెను (లూకా 2:51; యోహాను 2:3-11; 19:25-27; మత్తయి 15:3-6 చూడు) మరియు ఆ విషయమును ఆయన ప్రజల యెదుట ప్రదర్శించుచుండెను. ఏదిఏమైనా, ఈ సందర్భములో, ఆయన యొక్క దైవికము మరియు మానవీయమైన విశ్వాసపాత్రమునకు మధ్య ఒక సంఘర్షణ సృష్టింపబడినది, గనుక ఆయన వెంటనే తన దైవికమైన విశ్వాసపాత్రమునకు ప్రాధాన్యత నిచ్చుచు అందుకు సరిపడు సమాధానమునిచ్చాడు.

**యేసు** తన శిష్యులవైపు చెయ్యి చాపి వారే ఆయన యొక్క నిజమైన కుటుంబమని ఘోషించాడు. అటుతరువాత, పరలోకమందున్న (తన) **తండ్రి చిత్తము చొప్పున చేయు ప్రతి యొక్కడు** (7:21 చూడు) ఆయనతో కుటుంబ సంబంధము కలిగియున్నాడని ఆయన సెలవిచ్చాడు: **నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు** ననెను. ఈ జాబితాలో "తండ్రి" అను మాట లేదు ఏలయనగా ఈ హోదా దేవునికి ఆరక్షితము చేయబడినదై

యున్నది (23:9; ఎఫెసీయులకు 4:4-6). "సహోదరి" మరియు "తల్లి" అను మాటలు, ఆయన తన సమకాలికుల వలె గాక, అయన శిష్యులుగా నుండుటకు యేసు ఆడవారిని కూడ ఆహ్వానించుచుండెనని తెలియజెప్పుచున్నవి. స్త్రీలు యేసునకు ఆర్థిక సహాయమును అందజేసారు (లూకా 8:1-3), గనుక ఆయన స్త్రీలకు ఉపదేశించుట గూర్చి సంకోచించలేదు (లూకా 10:38-42; యోహాను 4:7-30).[6]

ఈ వచనములలో నుండి రెండు సత్యములు వెలికి తీయబడవచ్చును. ఒకటి, తన ఇహలోక కుటుంబము ఆయనకు దైవికముగా నియమింపబడిన బృహత్కార్యము నుండి తన మనస్సును అన్య విషయముల దిశగా మరలునట్లు చేయుటకు యేసు ఎన్నడును అనుమతించలేదు (యోహాను 2:4; 7:6 చూడు). రెండవది, ఒకని భౌతిక కుటుంబ బంధము కంటె మరి ఎక్కువ సన్నిహితమైన ఆధ్యాత్మిక బంధమున్నది (8:21, 22; 10:34-37 చూడు).

✧✧✧✧✧ **పాఠములు** ✧✧✧✧✧

### అన్నిటిని మించిన అతి గొప్ప సూచన (12:39, 40)

అన్నిటిని మించిన అతి గొప్ప సూచన యేసు క్రీస్తు యొక్క పునరుత్థానమై యుండినది, ఏలయనగా ఆయన నిజముగా దేవుని కుమారుడై యుండెనని ఆయన పునరుత్థానము రుజువు చేసినది. యేసు "మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెనని" పౌలు గ్రంథస్థం చేసాడు (రోమీయులకు 1:1-7). పునరుత్థాన సత్యమే క్రైస్తవ విశ్వాసమునకు పునాదియై యున్నది; మనము పునరుత్థానుడైన రక్షకుని సేవించుచున్నాము, ఆయన దేవుని కుడి పార్శ్యమునకు హెచ్చింపబడి యున్నాడు! యేసు సమాధిలో నుండి లేచి వచ్చాడను వాస్తవము ఆయన తిరిగి వచ్చినప్పుడు మనము కూడ శారీరక పునరుత్థానమును అనుభవించుదుమని మనకు అభయమిచ్చుచున్నది (1 కొరింథీయులకు 15:20-28, 50-58).

డేవిడ్ స్టూవర్ట్

### యోనాను గూర్చిన చారిత్రాత్మకత (12:40)

గత రెండు శతాబ్దాలకు సంబంధించిన అనేక మంది ఉదార పండితులు యోనా అనుభవములో గల చారిత్రాత్మకత విలువను తగ్గించారు. వారు దానిని కేవలము ఒక ప్రాచీన కథగా, ఒక సూచనాత్మక ఉపమానముగా, లేదా ఒక రూపకాలంకారముగా మాత్రమే దృష్టించుచున్నారు. ఏదిఏమైనా, ఈ విధమైన దృక్పథములు యోనా గ్రంథము యొక్క పాఠంతరమునకు ఖచ్చితమైన ప్రతీకలై యుండవు. అంతమాత్రమేగాక, మత్తయి 12:40లో వ్రాయబడియున్నట్లు యేసు చేసిన ఘోషణను వారు అలక్ష్యము చేయుచున్నారు యోనాను గూర్చిన చారిత్రాత్మక వృత్తాంతమును ఆయన తన సొంత పునరుత్థానమునకు ఒక చిహ్నాత్మకముగా ఉపయోగించాడు. ఒక సముద్ర భారీ జలచరము చేత యోనా నిజముగా మ్రింగబడి యుండనట్లయితే, యేసు అబద్ధికుడని అది సూచించును. ఇంకా, అది ఆయన పునరుత్థాన విశ్వసనీయతను బలహీనము గావించును. క్రైస్తవ విశ్వాసమునకు పునరుత్థానమే

ప్రధాన ఆధారమై యున్నది. "క్రీస్తు లేపబడని యెడల, మీ విశ్వాసము వ్యర్థమే; మీరింకను మీ పాపములలోనే యున్నారని" పౌలు రచించాడు (1 కొరింథీయులకు 15:17).

డేవిడ్ స్టూవర్ట్

## స్వస్థలాగమనమంటే సాతానుకు ఎంతో ఇష్టము (12:43-45)

యేసు కాలములోని ప్రజలు దయ్యముల గూర్చి బాగుగా ఎరిగియుండిరి. ఖాళీగా నున్న ఇంటిని ఖాళీగా నున్న జీవితముతో పోల్చుచూ, యేసు మత్తయి 12:43-45లో దయ్యముల గూర్చిన ఒక ఉపమానము చెప్పాడు. ఇటువంటి పరిస్థితులలో తన పని కొనసాగించుట అంటే సాతానుకు ఎంతో ఇష్టము. వాడు బైబిలు కథలోనికి మొదట "సమస్త భూజంతువులలో [జిత్తులమారిగా; ASV] యుక్తిగలదిగా" ప్రవేశించాడు (ఆదికాండము 3:1). గత సంవత్సరములన్నిటిలోను తనను తాను కనుపర్చుకొనకుండా, వాని గూర్చి గంభీరముగా పట్టించుకొనబడకుండా, మానవ విషయములను ప్రభావితము చేయుటకు వానికి గల సామర్థ్యము వాని అతి గొప్ప వంచనయై యుంటున్నది. ఈ ఉపమానములో, యేసు సాతాను యొక్క ప్రవర్తన గూర్చి సూత్రప్రాయమైన ఒక వ్యాఖ్యానమును సూచించాడు. సాతాను, వాస్తవమైనవాడు మాత్రమే కాదు, కాని వాడు పట్టువిడువనివాడై యున్నాడు. స్వస్థలాగమనమంటే వానికి ఎంతో ఇష్టము; (ఒకని జీవితములో) ఖాళీగా నున్న చోటును అప్పటికప్పుడు అక్రమించుట వానికెంతో ఇష్టము.

## చెడు స్థానములో మంచిని నింపుట (12:43-45)

"అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును" అని యాకోబు రచించాడు (యాకోబు 4:7). అయితే వాడు తాత్కాలికముగా పారిపోవచ్చును, కానీ వాడు అంత వరకు ఎక్కడ నివసించుచుండెనో, ఆ స్థలాన్ని మర్చిపోడు! ఒకడు యేసు క్రీస్తు నిమిత్తమై సాతానుతో సంబంధాలు ఒకసారి తెంచుకొన్నంత మాత్రాన వాడు అతనిని శోధించు కార్యమును అంత సులభంగా మానివేయడు. చెడును నిర్మూలించుట అనగా, అదే స్థలములో నిర్మాణాత్మకమైన మంచిని ఉంచుటకు అట్టి స్థలమును శుభ్రము చేయుట మాత్రమే ఔతోంది. మనకు తెలియజెప్పబడిన ఉపమానములోని దయ్యము అదివరకు వాడు నివసించుచుండిన ఇంటికి తిరిగి వచ్చినప్పుడు అది ఖాళీగా నున్నదని కనుగొనినందు వలన, వాడు తనతో కూడ మరి యేడు దయ్యములను తీసికొని వచ్చాడు.

ఏ చోట కూడ ఎంతో కాలము ఖాళీగా ఉండనేరదు. చెడు తొలగింపబడినప్పుడు, దాని స్థానంలోనే నిర్మాణాత్మకముగా మంచి వెంటనే ఉంచబడవలెను. ఒకడు చెడును దూరముగా ఉంచగలుగునట్లు వాడు దేవుని యెడల కార్యశీలకమైన అంకితభావముతో ఆయన ఉద్దేశములను నెరవేర్చు కార్యకలాపములలో నిమగ్నమై యుండవలెను.

## "దయ్యములను" వెళ్లగొట్టు విధానము (12:43-45)

ఈ రోజుల్లో దయ్యములు మానవుల శరీరములలో నివసించవు. కాని మనకు విరోధముగా సాతాను వాని శక్తిని మరియు ప్రభావమును యింకను సద్వినియోగము

చేసికొనుచున్నాడు. వాని కార్యకలాపములను అనేక వాక్యభాగములలో ప్రతిబింబింపబడి యున్నవి (లూకా 8:12; 2 కొరింథీయులకు 2:11; ఎఫెసీయులకు 6:11–16; 1 థెస్సలొనీకయులకు 2:18; 1 తిమోతి 3:6, 7; 2 తిమోతి 2:24–26). సాతానును మనము ఎదిరించవలసినదే (యాకోబు 4:7; మత్తయి 16:21–23; లూకా 22:31, 32; ఎఫెసీయులకు 4:27; 1 పేతురు 5:8 చూడు).

*ఈ "దయ్యములు" ఏవైయున్నవి?* (1) వంచన, (2) నిరుత్సాహము, (3) ఉదాసీనత, మరియు (4) వాయిదా వేయుట యనునవి కొన్ని దయ్యములు.

*ఈ దయ్యములను మనము "వెళ్లగొట్టుట" ఎలా?* (1) ప్రభువునకు సన్నిహితముగా నుండుట ద్వారా, (2) దేవుని కొరకైన పనులలో నిమగ్నమై యుండుట ద్వారా, మరియు (3) ఆత్మ ఖడ్గమును, అనగా దేవుని వాక్యమును శక్తివంతముగా ప్రయోగించుట ద్వారా మనము దయ్యములను వెళ్లగొట్టగలము.

మన జీవితములలోనికి చొరబడు చెడు గూర్చి చేపట్టవలసిన చర్యలు చేపట్టకపోవుట మనము చేయగల ఘోరాతి ఘోరమైన పొరబాటై యున్నది. మంచివారిని జయించగలుగునట్లు సాతానుకు అవసరమైనదేల్లా, వానికి విరోధముగా పోరాడుటకు వాడు ఏమియు చేయకుండా ఉండుటయే. మనము దేవుని యొద్దకు పారిపోయినట్లేయితే, సాతాను మన యొద్ద నుండి పారిపోవును.

## మరియను ఆరాధించుట (12:46–50)

ఈ రోజుల్లో కొన్ని మతపరమైన గుంపుల చేత మరియ మీద కుమ్మరింపబడుచున్న పొగడ్తల ప్రశంస అక్రమమైనదియు దేవదూషణకు సంబంధించిన అంశమై యున్నది. మరియ "దేవుని తల్లి" యై యుండినందున, ఆమెయే దైవికమైనదై యుండవచ్చును గనుక ఆమె ఒక అద్భుతకరమైన జన్మ ద్వారా ఈ లోకములోనికి ప్రవేశించి యుండవచ్చునని పాపరహితమైన గర్భధారణ గూర్చిన సిద్ధాంతము ప్రతిపాదించుచున్నది. ఈ అసత్య పూర్వసిద్ధాంతము ఆధారంగా, ప్రజలు మరియను ఆరాధించుటకును, లోకాతీతమైన శక్తులు ఆమెకు కలవనియు పరిగణించుటకును ప్రారంభించారు. 12:46–50లో వ్రాయబడి యున్నట్లు యేసు పరిచర్యలోనికి ప్రవేశించిన అనవసరమైన ఈ జోక్యము గూర్చిన ఇతివృత్తము ఇతరమైన ఏ వ్యక్తి కంటెను మరియ గౌరవనీయమైన ఉన్నత స్థానములో ఉంచబడకూడదని చెప్పుటకు ఒక సూచనయై యున్నది.

## దేవుని కుటుంబము (12:46–50)

దేవుని కుటుంబములో భాగమై యుండుట ఎంతో గొప్ప దీవెనయై యున్నది. దేవుడు మన తండ్రియై, యేసు మన పెద్ద అన్నయై యున్నారు (రోమీయులకు 8:14–16; హెబ్రీయులకు 2:10–18). మనము ఉపదేశించుటకును. పోషించుటకును, మరియు ప్రోత్సాహించుటకును మనకు సోదరసోదరీమణులున్నారు. మనము మన జయాపజయాలను ఒకరితో నొకరము పంచుకొనవచ్చును, ఒకరితో నొకరము సంతోషించవచ్చును మరియు ఏడ్వవచ్చును (రోమీయులకు 12:15). అవి ఆధ్యాత్మికమైనవైనను లేదా భౌతికమైనవైనను, క్లిష్ట పరిస్థితులలో పరస్పరము ఒకరినొకరము ఆదుకొనవచ్చును (గలతీయులకు 6:1,

2, 10). దేవుని కుటుంబము ప్రతి సభ్యునికి ఎంతో అర్థసహితమైనదై యున్నది, ఐహిక కుటుంబములు లేనివారికి మరియు వారి విశ్వాసమును ఒకరితో నొకరు పంచుకొనని కుటుంబములకు ఒక ఆశ్రయమై యున్నది.

దేవిడ్ స్టూవర్ట్

---

సూచనలు

[1]Jack P. Lewis, *The Gospel According to Matthew,* Part 1, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1976), 178. [2]Talmud *Pesahim* 4a; *Nazir* 5b. [3]Lewis, 179. [4]Tobit 8:3; Baruch 4:35 చూడు. [5]Bruce M. Metzger, *A Textual Commentary on the Greek New Testament,* 2d ed. (Stuttgart: German Bible Society, 1994), 26-27. [6]దీనికి తారతమ్యముగా, యూదా మత బోధకులు, "స్త్రీలతో అధికంగా మాటలాడకూడదు" అంటూ పురుషులను హెచ్చరించారు. "ఒక పురుష్యుడు ఒక స్త్రీతో అధికంగా మాటలాడుట ద్వారా, (1) తనకు తానే కష్టము కలిగించుకొనును, (2) తోరాను అధ్యయనము చేయుటలో గడుపగల సమయమును వృథా చేయుచుండును, మరియు (3) నరకమును వారసుడౌతాడని వారు చెప్పుచుండిరి. (Mishnah *Aboth* 1.5.)